01ATP23 F_01ATP23 F.qxd 23-09-2024 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# బాధ్యత పెంచారు...అభివృద్ధికి బాటలు వేస్తా -ఎమ్మెల్యే కాలవ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ , సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** అనంతపురం, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యేగా తననఉ అత్యధిక మెజార్టీతో గెలిపించి బాధ్యత పెంచారని, అందుకు కట్టుబడి అబివృద్ధికి బాటలు వేస్తూ మీకు సెవలు అందిస్తానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామంలో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మంచి ప్రభుత్వం 100రోజుల పాటన కార్యక్రమ గ్రామ సభలకు జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌తో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సంక్షేభంలోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలనందిస్తున్న పాలదక్షుడు కూటమి ప్రభుత్వం సారతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమైందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడివంద రోజులు పూర్తిచేసుకుం దని, ఈ వంద రోజుల్లో ప్రజలకు అందించిన మంచి ప్రభుత్వం కార్యక్రమాలు వివరిస్తూ అభివృ ద్ధికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాల ను ప్రజలతో సేకరించి ప్రధానమంత్రి మోదీ సహకారంతో ప్రణాళికాబద్దంగా అభివృద్ధికి బాట లో వేస్తామని ఆయన తెలిపారు. మన సీఎం రైతులకు అండగా నిలిచి మాజీ సీఎం జగన్‌మో హన్‌రెడినడ దుర్మార్గ పాలనకు సంబంధించిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దుచేసి రైతుల హక్కులను కాపాడిన సీఎంగా చంద్రబాబు రైతులకు అండగా నిలిచి రైతుల హక్కులను కాపాడి వారికి భరోసా కల్పించారని ఆయన చెప్పారు. రాబోవు రోజులన్నీ మంచి రోజులని ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సెక్స్ పథకాలు అమలుపరిచి అన్ని సమాజిక వర్గాలకు చేయూతనందిస్తామని ఆయన తెలిపారు.

### సరిహద్దు మండలాల అభివృద్ధికి చేయూత...జిల్లా కలెక్టర్

రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలోని కర్ణాటక సరిహద్దు మండలాలైన డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, గుమ్మఘట్ట, కణేకల్లు, కంబదూరు, కుందుర్చి మండలాల సర్వతోముఖాభివృద్ధికి చేయూతనందిస్తానని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ ప్రజలకు తెలిపారు. వందరోజుల ప్రభుత్వ పాలన బాగుందని, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు వేదికలు నిర్వహించడం ప్రజజా చైతన్యానికి నాంది అని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రజలు తెలుసుకుంటారన్నారు. సమస్యలపై జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంకు మారుమూల ప్రాంతాల నుండి హాజరై ఎందుకు ప్రజలు ఇబ్బందులు పడతారని మండల స్థాయిలోనే 442సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచామని, మరో వంద సేవలు మండల కార్యాలయాలు నుంచి అందించడం జరుగుతుందని, ఆ సోలో తమ ఉద్యోగులు పాలుపంచుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. గ్రామాల ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతో పాటు మా ఉద్యోగుల సమూహం కూడా పనిచేస్తూ అందుకు అవసరమైన ప్రణాళికలతో ప్రజల ముందుకు వెళ్తామని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అందరం కొనసాగుతామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డివిజనల్ ఆర్డీఓ రాణిసుస్మిత ప్రజల అభివృద్ధి కోసం ఉద్యోగులు సమన్వయంతో ఎలా పనిచేస్తారన్న సభలో క్షుణంగా వివరించారు. నూతన ప్రభుత్వం వందరోజుల పాలనపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం, చంద్రబాబునాయుడు పాలన దక్షత పైన ముందుచూపుతో ప్రజల వద్దకు ఎలా ఎళ్తుంది అన్న వివరాలను రాయదుర్గం జనసేన పార్టీ కన్వీనర్ మంజునాథగౌడ్ తెలిపారు. అనంతరం రాయదురనగం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో సూపరైన్వజర్ ఈశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు

మిగతా 2 లో...

# కందుకూరు శివారెడ్డి హత్య కేసులో ఏడుగురికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష

- శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు.. అందరూ రౌడీషీటర్లు.. - అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నింధితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నింధితులు - ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్ర ఇంకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాది ంచుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రోక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడి పోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం

మిగతా 2 లో...

# ప్రశ్నిస్తే టీసీలు ఇస్తారా..!

- అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని ప్రశ్నించిన తల్లిదండ్రులు
- ఫీజుల బకాయి నెపంతో విద్యార్థుల టీసీలు వ్రాసిన పల్లవి పాఠశాల యాజమాన్యం
- బిక్కుబిక్కుమంటూ పాఠశాల ముందు నిలబడ్డ విద్యార్థులు
- తహశీల్దార్ కార్యాలయానికి చేరిన పంచాయతీ
- పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

**గుంతకల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యం ఆగడాలు శృతి మించిపోతున్నాయి. దయాదాక్షిణ్యాలు మరిచి ధనార్జనే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వ్యయప్రయాసాలు ఓర్చి ఉన్నదంతా ఊడ్చి చదువులకు వెచ్చిస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుంటూ బీదా, సాదా అన్న తేడా లేకుండా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తున్నారు. కసాపురం రోడ్డులోని పల్లవి పాఠశాల యాజమాన్యం తీరే ఇందుకు నిదర్శనం. అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని ప్రశ్నించిన తల్లిదండ్రుల పిల్లలకు ఫీజుల బకాయి నెపంతో ఏకంగా టీసీలు వ్రాశారని గత శనివారమే విద్యార్థుల తండ్రి మద్దిలేటిని పాఠశాలకు పిలిపించి మీ పిల్లలకు సంబంధించిన టీసీలు, స్టడీ సర్టిఫికెట్లను సిద్ధం చేశామని చెప్పారు. అంతేకాకుండ మీరే టీసీలు కోరినట్లు వినతిపత్రం ఇవ్వాలని హుకుం జారీ చేసినట్లు మద్దిలేటి వాపోయాడు. విద్యా సంవత్సరం మధ్యలో టీసీలు ఇస్తే విద్యార్థుల పరిస్థితి ఏంటని తండ్రి యాజమాన్యాన్ని నిలదీశారు. ఏమి చేయాలో తెలియక విద్యార్థి సంఘం నాయకులను ఆశ్రయించాడు. స్పందించిన విద్యార్థి సంఘాల నాయకులు సి.రమేష్, వెంకీ, శివరాజ్, వంశీ తదితరులు తహశీల్దార్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. తహశీల్దార్ రమాదేవి జోక్యం చేసుకుని విషయంపై ఆరా తీశారు. పాఠశాల యాజమాన్యాన్ని కార్యాలయానికి పిలిపించి ఘటనకు సంబంధించిన విషయా లను తెలుసుకుని మందలించారు. విద్యార్థులను యదావిధిగా పాఠశాలలో కొనసాగించాలని హెచ్చరించారు. దీంతో చేసేదిలేక యాజమాన్యం విద్యార్థులను పాఠశాలలో కొనసాగిస్తామని చెప్పారు. ఇదిలా వుండగా పట్టణంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని గణేష్‌బుక్‌స్టాల్ నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థులకు అధిక ధరలకు పుస్తకాలు అంటగడుతున్నారని బహిరంగ ఆరోపణలు వున్నాయి, ఎలాంటి బిల్లులు లేకుండా పాఠ్యపుస్తకాలను విక్రయించారని గత నాలుగు రోజుల క్రితం కసాపురం పోలీసుస్టేషన్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బుక్‌స్టాల్ నిర్వాహకులను పోలీసుస్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ మందలించి పంపించేశారు. ఇదిలా వుండగా గత కొన్ని రోజుల నుండి పాఠశాల ముందు విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేస్తూనే వున్నారు. అనుమతి లేని భవనంలో నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్‌ను నిర్వహిస్తున్నారని హాస్టల్‌ను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖాధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా వుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని అనుమతి లేని భవనంలో నిర్వహిస్తున్న హాస్టల్‌ను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**టీసీలు రాయడం వాస్తవమే :** ఈ విషయమై విద్యాధికారి-1 మస్తాన్‌రావును ప్రభాతవార్త వివరణ కోరగా విద్యార్థుల టీసీలు రాసిన మాట వాస్తవమేనన్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న హాస్టల్‌ను త్వరలోనే మూసివేస్తామని వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 510 అర్జీలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 510 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం వ్యవసాయశాఖ, అనుబంధ రంగాల ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమానికి సంబంధించిన పొలంపిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అదేవిధంగా మీ విజన్-మా మిషన్ కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మిద్దాం అంటూ రూపొందించిన స్వర్ణాంధ్ర 2024 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# దులీప్ ట్రోఫి టోర్నమెంట్ నిర్వహణ విజయవంతం

- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను సన్మానించిన ఎల్.ఆర్.జీ స్కూల్ సూర్వ విద్యార్థులు
- ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో త్వరలో మహిళల అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్

ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను సన్మానిస్తున్న దృశం

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:**

జాతీయ స్థాయిలో మూడు వారాల పాటు తులీప్ ట్రోఫి టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించినందుకు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను తాను చదువుకున్న ఎల్.ఆర్.జీ స్కూల్ సూర్వ విద్యార్థుల సంఘం నేతలు సోమవారం ఉదయం ఘనంగా సన్మానించారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలోని అనంతపురం జిల్లాలో స్పోర్ట్స్ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్న మాంచో ఫెర్రర్‌ను ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతపురం జిల్లాలో పేదరికం నిర్మూలణ కోరకు తాగునీటి మరియు విద్యా సౌకర్యల కోసం కృషి చేయడంలో ఆర్డీటీ సంస్థ ముందజలో ఉన్నదని గుర్తు చేశారు. త్వరలో మహిళల అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌కు రానున్నదని ఈ సందర్భంగా మాంచో పెర్రర్ వారికి తెలిపారు. ఎల్.ఆర్.జీ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వసుంధర, పూర్వ విద్యార్థులైన బిజేపి రాష్ట్ర నాయకులు లలిత్ కుమార్, టీచర్ సునీత, సీనీ యాక్టర్, షార్ట్ ఫీలిం మేకర్ రంజిత్, ఫైనాన్షియర్ లక్ష్మిప్రసాద్, హర్షద్ జైన్, వి.ఎం.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

## -జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

కలెక్టర్‌కు విన్నవించుకుంటున్న గంగిరెడ్డి పల్లి గ్రామస్తులు

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కొరకు ఎంతో ఆశతో వచ్చే ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిబక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నార ప్రజల నుండి 309 అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని, రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు, తదితర అంశాలపై వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వరం పరిష్కరించాలన్నారు. సకాలంలో కౌంటర్ ఫైల్స్, అపిల్ దాఖలుచేయాలని, జిల్లా అధికారులు వారి సిబ్బంది కారణంగా ఏమైనా తప్పు ్లు జరిగే ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2 లో...

# అనంతను కలిసిన గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనంతపురంజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు అనంతను కలిసి పుష్పగుచ్చం అందజేసి వైసీపీ నూతన అధ్యక్షుడిగా నియామకం అయినందుకు శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేపతంపై వారు చర్చించారు.

**జిల్లా వైకాపా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్చాలు అంజదేస్తున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్**

02ATP27_02ATP27.qxd 23-09-2024 PM 11:00 Page 1



# స్వచ్ఛత సంస్కార్ క్లీన్ ఆంధ్రప్రదేశ్

## మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

## మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప

రాయదుర్గం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

పట్టణంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని ఆవరణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం చైర్‌పర్సన్ శిల్ప మాట్లాడుతూ ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికుల హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యంపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శారద, శ్రీలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, ప్రశాంతి, పద్మజ, కోఆప్షన్ మెంబర్ సజీర్, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివ, ప్రభుత్వ డాక్టర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, శానిటరీ సెక్రెటరీలు, ఎయన్ఎంలు, సెక్రెటరీలు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి

మండల పరిధిలోని గొడిశెపల్లి గ్రామానికి చెందిన బోయ గంగాధర(32)ఆదివారం మధ్యాహ్నం 4గంటల సమయంలో అనారోగ్యాంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి సోమవారం ఉదయం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతునికి నివాళులు అర్పించి రూ.10వేలు తన సొంత నిధులను ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ గంగాధర లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటని, ఈ సంఘటన తట్టుకునే ధైర్యాన్ని ఆ దేవుడు ఆ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకున్నాడు. ఆ కుటుంబానికి తన వంతు సహకారం ఏళ్ల వెళ్లలా ఉంటాయని తెలిపారు.

# కేటిఎస్‌లో రక్తదాన శిబిరం

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపుగా 60మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రఘురాంమూర్తి ప్రోత్సాహం ఎంతగానో ఉందని, జాతీయ సేవా పథక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్సిసి సిటిఓ కిరణ్, అధ్యాపకులు పరిష, లక్ష్మీనారాయణ, బాల నరసింహులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, జి.కోదండరాములు, శ్రీదొడ్డ నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడేట్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

## - సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రంలో మాత్సోవాలు నిర్వహిస్తున్న దృశ్యం

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ మాత్సోవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాపాలని, ముర్రుపాలు బిడ్డ ఎదుగుదలకు శ్రేయస్కరమని, వ్యాధినిరోదక శక్తులు పాలల్లో ఉంటాయని అందుకే బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాపాలని, అంగన్వాడీ పరిధిలో గర్భవతులకు అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి కిషోర బాలికలకు ఆరోగ్యంపై పలు సహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మంజళబాయి, శోభారాణి, చంద్రకళ, హెల్పర్లు వీనాబాయి, వసంత, మారెక్క, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో.. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

శెట్టూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

శెట్టూరు మండలం, లక్ష్మంపల్లి గ్రామంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సచివాలయం సిబ్బంది గ్రామ టిడిపి నాయకులు కలిసి ఎన్‌డిఎ ప్రభుత్వం 100 రోజుల పూర్తిచేసుకునన్నందున ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎం.ఖాదర్ వలీ, నాయకులు వీరాంజినేయులు, గంగాధర్, బస్వామి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల పాలన పై ఇంటింటా టిడిపి నాయకులు ప్రచారం

వంద రోజులు పాలనపై స్టిక్కర్లు అందజేస్తున్న తెదేపా నాయకులు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలనపై సోమవారం కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి గ్రామంలో టిడిపి ఉప సర్పంచ్ మల్లికార్జున, గ్రామ కమిటి అధ్యక్షుడు వెంకటేశులు, టిడిపి సీనియర్ లీడర్ గోపాల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింట ప్రచారాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీస్ సీనియర్ నాయకుడు బోయ మారెప్ప మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి వంద రోజులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వంద రోఉలు పాలనలో సాధించిన ప్రగతిని ఇంటింటా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సూపర్ సెక్స్ పథకాలను వంద శాతం అమలు జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో కేవలం నాయకులు, కార్యకర్తలు మాత్రమే పథకాలు అమలు చేయడం జరిగిందని వాపోయారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో అల్లులైన వారందరికి పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్లపై వస్తున్న మురుగునీటిని అరికట్టాలని ప్రజలకు సూచించారు. పలుచోట్ల కూరుకుపోయిన మురుగు కాలువలను శుభ్రంచేయించారు. గృహాలు పక్కన వీధుల్లోనూ చెత్తా తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లోకనాథ్ చౌదరి, సంక్షేమ కార్యదర్శి అనిల్‌కుమార్, తెలుగుదేశంపార్టీ బోయ మారెప్ప, గ్రామ కమిటి అధ్యక్షుడు వెంకటేశులు, టిడిపి సీనియర్ లీడర్ గోపాల, ఎ.ఆదినారాయణరెడ్డి, సర్మాస్, ఉప సర్పంచ్ మల్లికార్జున, యు.రామాంజినేయులు, గంగిరెడ్డి, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 24 నుంచి పొలం పిలుస్తోంది

శెట్టూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 24 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గౌరీ తెలిపారు. అనుబంధ శాఖల క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక సాగు పద్ధతులు తెలియజేశారు. రైతులు వ్యవసాయ అధికారులు తెలియజేసే సూచనలు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని సూచించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల సదస్సులు నిర్వహించబడుతాయి. 24న ఉదయం మొలకలేడు, మధ్యాహ్నం తిప్పనపల్లిలో పొలం పిలుస్తోంది క ఆర్యక్రమం నిర్వహించబడుతుంది. కావున రైతులు ప్రజా ప్రతనిధులు ప్రతి ఒక్కరూ పాల్గొన వలసిందిగా ఒక ప్రకటన విడుదల చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలకు ఘన సన్మానం

## -సేవలను కొనియాడిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్

ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు ఆది రాజేష్, యం.శ్రీనివాసులు, ఎస్.షేక్షావలి, పి.ఆయూబ్‌ఖాన్, టి.వెంకట్, బి.కిష్టప్పను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఘనంగా సన్మానించింది. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమానికి ఫెడరేషన్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలైన ఉపాధ్యాయులను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ పరిధిలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల నుంచి ఎక్కువ మంది ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోవడం హర్షనీయమన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప మాట్లాడుతూ అన్ని వృత్తులోకి ఉపాధ్యాయ వృత్తి గొప్పదని విద్యను బోధించడంతోపాటు సామాజిక సేవ కూడా ఉపాధ్యాయులకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.పాండురంగ, బి.సి.ఓబన్న, బి.నజీర్, టి.నరసింహులు, యం.రామాంజినేయులు, ఇమామ్, ఎస్.కిషోర్, పి.జయరామిరెడ్డి, యం.వీణాకుమారి, బి.చంద్రశేఖర్, యం.మహేశ్వరప్ప, ఆదినారాయణ, మునిస్వామి, టి.గోపాల్, మల్లేష్, ఆర్.లోకేష్, కళా వ్యన్‌కుమార్, యం.కె.నాగరాజు, టి.ప్రభాకర్, కె.రాముడు, భూమా రామాంజినేయులు, పెన్నోబిశేసు తదితరులు పాల్గొన్నారు.

# శోకసముద్రంలో అబ్బేదొడ్డి గ్రామం

గుత్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

అనంతపురంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన దంపతులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి, రంగమ్మ దంపతులు తమ కుమార్తెను చూసేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా వారు చేయని తప్పుకు పక్కన వున్న ఐచర్ వాహనం అదుపుతప్పి వారిపై పడింది. బైకుపై ప్రయాణిస్తున్న వారు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఆ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. గ్రామంలో వివాద రహితునిగా సౌమ్యునిగా వ్యవసాయం చేసుకుంటూ జీవించే ఆ దంపతులు అకాలమరణం చెందడంతో గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. పెద్దసంఖ్యలో వారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలివెళ్లారు. వారి మృతి పట్ల సర్పంచు లావణ్య, కాంతారెడ్డి, నాగార్జునరెడ్డిలు సంతాపం తెలిపారు. వారి మృతి అత్యంతబాధాకరమని వారు పేర్కొన్నారు.

# గుడిబండలో ఉలవలు పంపిణీ

గుడిబండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని తాళ్లకెర గ్రామ పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు అందించిన మంచిని ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రాధిక, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లాయర్ శివకుమార్, మాజీ ఎ ంపిటిసి కిష్టప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, భీమరాజు, బల్లేకట్ట ఈరన్న, రామచంద్ర, తిప్పేస్వామి, రమేష్, జయన్న, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డుభద్రత నియమాలు పాటించాలి - ఎస్ఐ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

చిలమత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎస్ఐ మునీర్‌అహమ్మద్ పేర్కొన్నారు. మండలంలోని గద్రాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం సైబర్‌నేరాలు, ఈవ్‌టీజింగ్, తదితర వాటిపై ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. సైబర్ క్రైం 1930పై ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా దుకాణాలపై పోలీసుల దాడులు

చిలమత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

స్వాధీనం చేసుకున్న టపాసులు

మండల కేంద్రంలో అక్రమంగా బాణసంచా నిల్వ వుంచిన దుకాణాలపై సోమవారం ఎస్ఐ మునీర్‌అహమ్మద్ దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక షాపులో అక్రమంగా నిల్వ వుంచిన టపాసులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టపాసులు అక్రమంగా నిల్వ వుంచుకున్నా, విక్రయించినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఏ.కొత్తపల్లి గ్రామంలో వైద్యశిబిరం

అమడగూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

వార్త ప్రభావం

వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తుండడంతో వార్త దినపత్రికలో "అధికారుల నిర్లక్ష్యం - విజృంభిస్తున్న డెంగ్యూజ్వరాలు" అన్న వార్త ప్రచురిం చిన విషయం విదితమే. దీంతో స్పందించిన అధికారులు గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు హాజరైన వారికి వైద్యపరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జ్వరాలబారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాను పరిశుభ్రంగా వుంచుకోవాలని వారు ప్రజలకు తెలియచేశారు.

# ఇది మన మంచి ప్రభుత్వం

## - ఎన్డీఏ కూటమి నాయకులు...

పెనుకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూమిటి నాయకులు...

తెలుగుదేశం ఎన్నారీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేసిందని తెలుగుదేశం నాయకులు ఎట్టణ వాసులకు వివరిం చారు. ఇది మన మంచి ప్రభుత్వా మని ప్రజలకు తెలియజేశారు. సోమవారం పట్టణంలోని తోటగిరి, కుమ్మరదొడ్డి, చెరువు రోడ్డు ప్రాంతాలలో తెలుగుదేశం నాయకులు ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఎన్డీఏ ప్రభుత్వం 100రోజుల పాలన గురించి వివరిస్తూ, ఫించన్లు పెంపు, నిరుద్యోగులకు 16,500పోస్టులకు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని, పెనుకొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5కోట్లకు పైగా నిధులను మరియు ఎంజెపి బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను కూడా మంత్రి సవితమ్మ మంజూరు చేయించారని, వచ్చే దీపావళికి ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, తెదేపా నాయకులు నరేంద్ర, జప్రల్లా ఖాన్, త్రివేంద్ర, మణి, సుబ్రహ్మణ్యం, పులుగూర శ్రీనివాసులు, అరుణ, బోయ నంజుండ, లక్ష్మిదేవమ్మ, కుమారమ్మ, చెంద్రాయుడు, సోము, శ్రీదేవి, గోపి, బర్కత్, చంద్రకాంతమ్మ, సూరి, షమూన్, నజీర్, బాబా ఫకృద్దీన్, కలెకెరి ఖన్నా, ఆంజి, గోపాల్, బిజెపి నాయకుడు హనుమంతు, జనసేన నాయకురాలు శ్రీదేవి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి పోస్టుల భర్తీకై దరఖాస్తుల స్వీకరణ

గుత్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సిడిపిఒ మాట్లాడుతున్న దృశ్యం

స్త్రీ శిశుసంక్షేమశాఖ గుత్తి ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్ల పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ ఢిల్లీశ్వరి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో 5 ఖాళీలు వున్నాయన్నారు. గుత్తి పట్టణంలోని అంకాలమ్మవీధిలో అంగన్‌వాడి వర్కర్ పోస్టు, గుత్తి మండలంలోని అంకాలమ్మగుడి పద్మనాభయ్య ఫ్యాక్టరీ కొత్తపేట-1తో పాటు పామిడి మండలం అమీన్‌పల్లి గ్రామంలో 4 అంగన్‌వాడి హెల్పర్ పోస్టులు ఖాళీగా వున్నాయన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై వివాహితులై స్థానికంగా నివాసం వుంటూ 21 నుండి 35 సంవత్సరాలలోపు వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్సి, ఎస్‌టిలకు కేటాయించిన ఖాళీల్లో కొంత మేర మినహాయింపు వుంటుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు తమ దృవీకరణపత్రాలను గెజిటెడ్ అధికారితో సంతకం చేయించి దరఖాస్తులను 7 రోజుల వ్యవధిలోగా ప్రాజెక్ట్ కార్యాలయంలో అందచేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అభ్యర్థుల ఎంపిక వుంటుందని ఆమె తెలిపారు.

# కందుకూరు శివారెడ్డి హత్య కేసులో ఏడుగురికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష

మొదటిపేజీ తరువాయి... ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ద్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భానుప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కిందపడగా, బాలకృష్ణ,విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చపిఓయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్ ఎ్ల యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జి షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గు ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెక్షన్స్ కోర్టులో ఎస్సి, 74/2022గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారా యణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. తక్కిన ముగ్గురిపై నేరం రుజువు కానందున వారిపై కేసు కొట్టివేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్‌రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్షులు సేకరించి ముద్దాయిలకు శిక్ష పడేలా అప్పటి డిఎస్పీ జె.వెంకటరావ్, సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్ కృషి చేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లిరెడ్డి, కానిస్టేబుళ్లు, బి.రామ్మోహన్, చంద్రమౌలి, కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను తీసుకురావడంలో గట్టిగా కృషి చేశారు. కాగా ఈ కేసులో శిక్ష పడిన 6 మందిలో సూర్యనారాయణ మినహా తక్కిన వారంతా స్వయానా అన్నదమ్ములు కావడం, మిగిలిన వారందరూ రౌడీషీటర్లు కావడం, పలు హత్య కేసులలో నింధితులుగా ఉండడం విశేషం. వీరందరూ తెలుగుదేశం పార్టీ వారు కావడం వల్ల ఈ కేసుకు జిల్లాలో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# బాధ్యత పెంచారు...అభివృద్ధికి బాటలు వేస్తా -ఎమ్మెల్యే కాలవ

మొదటిపేజీ తరువాయి... ఎమ్మెల్యే, కలెక్టర్ ఆర్డీఓ చేతుల మీదుగా గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. లంబాడి బాలికల నృత్యాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ అ

03ATP23_03ATP23.qxd 23-09-2024 PM 11:23 Page 1



# కార్మిక చట్టాల సవరణ మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఎల్ఐసి క ఆర్యాలయం వద్ద బ్లాక్‌డే నిర్వహించిన వామపక్ష కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, సిఐటియుసి, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎస్.నాగేంద్రకుమార్, జె.రాజారెడ్డి, సురేష్‌లు మాట్లా డుతూ.. దేశ భద్రతకు ముప్పు తెచ్చేటువంటి, సంపాదన సృష్టించే శ్రామిక వర్గానికి తీవ్రంగా నష్టం చేసేటువంటి కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్రమోదీ బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై వామ పక్ష కేంద్ర, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అనంతపురంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట దేశ వ్యాప్తంగా బ్లాక్ డే సందర్భంగా నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ఎస్.నాగేంద్రకుమార్, జె.రాజారెడ్డి, సురేష్ తదితరులు మాట్లాడుతూ.. అంబానీ, అధానీ లాంటి కార్పోర ఏట్ కంపెఈల నుంచి రైతుల వ్యవసాయాన్ని కాపాడాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయాన్ని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కార్పోరేట్ కంపెనీలు దేశ సంపదను లూటీ చేస్తున్నారని తెలిపారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ పారిశ్రామిక వివాదాల చట్టం, సామాజిక భద్రతా చట్టం, సవరణ చేయడం వల్ల అసంఘటిత రంగంలోని నిర్మాణ రంగం ట్రాన్స్‌పోర్ట్ రంగం ఓడరేవులు తదితర రంగాలలో పని చేస్తున్న కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ బ్లాక్‌డే కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ఎం.నాగమణి, వెంకట్‌నారాయణ, నాగభూషణం, ఏటిఎం నాగరాజు, ఎర్రిస్వామి, ఆది నారాయణ, ఆజాంబ ాషా, రాజేష్ గౌడ్, చిరంజీవి, కృష్ణుడు, మల్లికార్జున, యేసురత్నం, ఎర్రిస్వామి, కృష్ణుడు, రామలింగారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇశ ఓవర్ చంద్రశేఖర్‌రెడ్డి, పుష్పరాజు, లక్ష్మి నరసమ్మ, మంత్రి వరలక్ష్మి పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# సిపిఎం నగర న్యూ కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లపట్టాల కోసం ధర్నా

అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

సిపిఎం నగర న్యూ కమిటీ కార్యవర్గ సభ్యులు ఇర్ఫాన్ అధ్యక్షతన అనంతపురం రూరల్ తహశీల్దారు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప, సిపిఎం నగర న్యూ కమిటీ కార్యదర్శి ఆర్.వి.నాయుడు పాల్గొని మాట్లాడుతూ.. ఉప్పరపల్లి గ్రామ పంచాయితీ సర్వేనెంబర్ 194/8 లెటర్‌లో గ్రామ కంట పొలంలో దాదాపు 600 కుటుంబాలు పేదలు గుడిసెలు వేసుకొని నివశిస్తూ ఉన్నారు. కక్కలపల్లి పంచాయితీ పరిధిలోని సర్వే నెంబర్ 225/2ఎలో 50 కుటుంబాలు నివశిస్తున్నారు. వీరందరూ దళితులు, వెనుకబడిన వర్గాల వారు, మైనార్టీలు, గిరిజనులు పట్టణంలో అనేక వృత్తులు చేపడుతూ ఇంటి అద్దెలు కట్టలేక తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయడం జరిగింది. కావున అధికారులు తక్షణమే స్పందించి అక్కడ మౌలిక వసతులు కల్పించాలని, పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్కీం కింద వీరందరికీ ఇళ్లనిర్మించి ఇవ్వాలని తహశీల్దారును కోరారు. మీ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తా నని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నగర న్యూ కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ, రామాంజినమ్మ, ప్రజాశక్తి నగర్ శాఖ కార్యదర్శి శ్రీని వాసులు, పెరుగు గోపాలు, గౌస్ అల్లాబకాష్, నరేంద్ర టీవి టవర్ వెనకాల ఉన్న కొత్తకాలనీ నారాయణమ్మ, ప్రమీళ, శంకర్, నల్లప్ప, వేణు పెద్ద ఎత్తున పేద లు పాల్గొని ధర్నా కార్యక్రమా న్ని విజయ వంతం చేయడం జరిగింది.

వినతిపత్రం అంజదేస్తున్న సిపిఎం నగర న్యూ కమిటీ నేతలు

## మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గార్లదిన్నెలోని ఏపిఆర్ఎస్ మైనార్టీ పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్లను విద్యార్థి సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ ఆలం, ఎఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నిరంజన్, పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి మాట్లాడుతూ.. గార్లదిన్నెలోని ఏపిఆర్ఎష్ మైనార్టీ గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక అనేక సమ స్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే అనంతపురం నగరం మూడో రోడ్డులోని అద్దె భవనంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలో కూడా వసతులు లేవన్నారు. కనీసం ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మైనార్టీ పాఠశాలలకు కేటాయించిన స్థలం లో వెంటనే భవనాలు నిర్మించి, తరగతులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఓ, ఎఐఎస్పి, ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు వసంత, మౌనిక, నబి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న నాయకులు

## పరిటాల సునీత చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం

- ఇటీవల వర్షాలకు కోతకు గురైన రాప్తాడు-చిన్మయనగర్ రోడ్డు
- పంచాయితీ నిధులతో తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టేలా ఆదేశాలు

రహదారి సమస్యపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రహదారి సమస్యకు పరిష్కారం దొరికి ంది. గత నెలలో కురిసిన భారీ వర్షాల వలన రాప్తాడు సమీపంలో ఉన్న పండమేరు వాగు.. ఉధృతంగా ప్రవహజంచింది. ఈ సమయంలో రాప్తాడు నియోజ కవర్గం కేంద్రం నుంచి జేఎన్‌టి యు, చిన్మయనగర్, అనం తపురం వైపుకు వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురైంది. దీంతో ప్రతి రోజు అనంతపురం నగరం లోకి వచ్చి వెళ్లే ఉద్యోగులు, చేతి వృత్తుల వారు, ఇతర కూలీలు, భవన నిర్మాణకార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పరిటాల సునీతకు తెలియ గానే వెంటనే స్పందించారు. తాత్కాలికంగా రహదారిని ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇచ్చా రు. పంచాయితీ నిధులతో సర్పంచి తిరుపాల్ ఆధ్వర్యంలో పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిటాల సునీత పరిశీ లించారు. అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- మై భారత్ ఆధ్వర్యంలో యువత ఎక్స్‌పర్‌మెంటల్ లెర్నింగ్‌పై శిక్షణ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్, నెహ్రూ యువ కేంద్రం అనంతపురం కాత్యాయని ఆసు పత్రి ఆధ్వర్యంలో ఎక్స్ పర్మెం టల్ లెర్నింగ్ ప్రోగ్రాంపై యువ తకు శిక్షణ కార్యక్రమం ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత , రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, నెహ్రూ యువ కేఉంద్రం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ గోవర్ధన్ శ్రీనివాసులు, పార్మసిస్ట్ చిన్ని కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతి థులు మాట్లా డుతూ.. ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని పేర్కొన్నారు. కాత్యాయని ఆసుపత్రి ఆధ్వర్యంలో రిజిస్టర్ చేసుకున్న వాలెంటీర్లు నెల రోజులపాటు డాక్టర్ల పర్యవేక్షణలో శిక్షణ తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రశంసా పత్రాన్ని తీసుకుని ఉపాధిని పొం దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోషియేషన్ అధ్యక్షులు కె.జయ మారుతి, సభ్యులు నాగేంద్ర ప్రసాద్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు ప్రిసిల్లా, అలేఖ్య, సాయినాథ్, జాతీయ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత ఎక్స్‌పర్మెంటల్ లెర్నింగ్‌పై శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు

## అసత్య ప్రచారాన్ని అరికట్టండి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

రాజీవ్ కాలనీ పంచాయితీ, భగత్‌సింగ్ నగర్ చెందిన వడ్డే హరికృష్ణ సమాచార చట్టం (ఆర్‌టిఐ), ఉమెన్ రైట్స్ పేరుతో పోలీసులకు, రెవెన్యూ అధికారులకు అసత్యపు సమాచారము ఇస్తూ, నగరంలోని 1వ డివిజన్ మహాత్మ గాంధీ కాలనీలో కొన్ని కుటుంబాలపై అన్యాయముగా, అక్రమంగా 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో పోలీసు కేసు లు పెట్టించి, కోర్టులకు వాయిదాలకు తిప్పించి, రాజీల పేరుతో డబ్బులు వసూలు చేయుచున్నాడు. నగరములోని చిన్న చిన్న స్థిరాస్తి వ్యాపారస్తులను,చిరు ఉద్యోగస్తులను డబ్బుల కోసం వేదించుచున్నాడు. ఇతనిపై ఇప్పటికి అన్ని పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు ఉన్నవి. నకిలీ సంతకాలతో ఇంటి పట్టాలను తీసుకొచ్చి అసలైన హక్కు దారులను వేదించుచున్నారు. ప్రస్తుతం 5 రోజుల క్రితం 100 డయల్‌కు ఫోన్ చేసి, పోలీసులకు అసత్యపు సమాచారము ఇచ్చి, నగరంలో అశాంతి వాతావర ణాన్ని కలగజేయుచు న్నాడు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడు. కావున తమ పోలీసు అధికారిగా హరికృష్ణపై పూర్తి విచారణ చేసి, హరికృష్ణ వెనుక ఎవ్వరున్నది విచారణ చేసి శిక్షించాలని ప్రార్థన. నగరంలో ప్రశాంత వాతావరణం ఏర్పరచ వలసినదిగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేకుల కుంట రామాంజినేయులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

రేకుల కుంట రామాంజినేయులు

# అంగన్వాడీ ఉద్యోగులకు దరఖాస్తులు ఆహ్వానం - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

శింగనమల ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ తెలిపారు. సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. అంగన్‌వాడీల నియామకం కొరకు నేటి నుంచి ఏడు రోజుల్లోగా అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుచున్నాయని, సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టులో దరఖాస్తులు పూర్తి చేసి తిరిగి కార్యాలయంలో సమర్పించి రసీదు పొందాలని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్య కర్త, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు వివాహితులై, స్థానికంగా నివాసం ఉండాలన్నారు. 01-07-2024 నాటికి దరఖాస్తు చేయు అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో 21 సంవత్సరాలు నిండిన వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు సైతం అర్హులన్నారు. అభ్యర్థులు తమ దరఖా స్తుతో పాటు కుల దృవీకరణ పత్రం, నివాసం, పుట్టిన తేది, 10వ తరగతి మార్క్స్ మెమో, ఆధార్‌కార్డు, వికలాంగత్వం సంబంధించిన పత్రాలు, గెజిటెడ్ అధికారిచే దృవీకరణ పత్రాలను జత పర్చాలన్నారు. సిడిపిఓలు నిర్వహించే తెలుగు డిక్టరేషన్ పాస్ కావాలన్నారు. సింగనమల ప్రాజెక్టు పరిధిలో గాంధీ నగర్ మినీ అంగన్‌వాడీ వర్కర్ బిసి-బి, శింగనమల మండల పరిధిలో శింగన మల -2 అంగన్‌వాడీ హెల్పర్ బిసి-డి, గోవింద రాయుని పేట అంగన్‌వాడీ హెల్పర్ ఓసి, కల్లూరు-3 అంగ న్ వాడీ హెల్పర్ ఎస్సీ, కల్లూరు04 : అంగన్‌వాడీ హె ల్పర్ బిసిడి, రాఘవేంద్ర కాలనీ అంగన్‌వాడీ హెల్పర్ ఓసి ఖాళీగా ఉన్నట్లు తెలియజేశారు.

సిడిపిఓ ఉమా శంకరమ్మ

## గుమ్మేపల్లిలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు డేగల లలితమ్మ

శింగనమల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మే పల్లి గ్రామంలో గ్రామ సర్పంచు డేగల లలితమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీ సూచన మేరకు సర్పంచు డేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సచ్ఛతహీ సేవా-24 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తడిచెత్త, పొడిచెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు నాగరాజు, నవీన్, లక్ష్మిదేవి, మహిళా పోలీస్ లక్ష్మిదేవి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సిబ్బంది, టిడిపి నాయకులు పవిత్ర, లక్ష్మయ్య, ఓబులరెడ్డి, కురుబ ఓబులేసు, ఓబులపతి, జనార్ధన్, వెంకటేష్, పెద్ద ఓబయ్య పాల్గొన్నారు.

## శింగనమలలో ఇది మంచి ప్రభుత్వం

శింగనమల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గ్రామ పంచా యితీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో ఇది మంచి ప్రభు త్వం కార్యక్ర మం నిర్వహించారు. రాష్ట్రంలో గడిచిన వంద రోజుల్లో వందకుపైగా చేసిన అభివృద్ధి పనులను వివరించి, ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అంటించారు. కూటమి ప్రభుత్వం 3 నుంచి 4 వేలకు పింఛన్ పెంచిందని, అంగవైకల్యం కలవారికి 15వేల వరకు మంజూరు చేసిందని, అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలి ంగ్ రద్దు, నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ లాంటి అనేక సంక్షేమ పథకా లను 100 రోజుల్లో అమలు చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సి.వెం కటేషులు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, బోయ సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయ ణ, జడేజా, శంకర్, ఎం.ఆదినా రాయణ, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్‌నారాయణ, కాయల సురేష్ యాదవ్, మాసుల్ సూర్యప్ర కాష్, డి.ము నీంద్ర, కూరగాయల సత్తి, గంటా శివ, మసూద్‌వలి, స్కూల్ కమిటీచైర్మన్ బోయ సురేష్, వీరాంజినేయులు, నరసింహా, మహేష్ యాదవ్, బోయ నరేష్, కాయల శంకర్, పంచాయితీ కార్య దర్శి రామాంజినేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉద్రిక్తత..!

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి డ్రైవర్ బిజెపి నాయకులకు మధ్య వాగ్వాదం - మాటమాట పెరిగి దాడులకు దారి తీసిన ఘటన..! - సాక్షిటివి పాత్రకేయుడుపై దాడికి పాల్పడిన కూటమి కార్యకర్తలు..!

ధర్మవరం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ధర్మవరం సబ్ జైల్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలానికి చెందిన వైసీపీ కార్యకర్తలు ధర్మవరం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉండగా వారిని పరామర్శించేందుకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సబ్ జైలు వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే సబ్ జైలు కాంపౌండ్ నుంచి యూటర్న్ తీసుకున్న సందర్భ ంలో అదే దారిలో బిజెపి నాయకులు కూటమి కార్యకర్తలు వాహనాల్లో వెళ్తున్నారు. ఈ సమయంలోనే సబ్ జైలు ప్రాంతంలో పార్కింగ్ అనుకూలం లేకపోవడంతో వెనుతిరిగి వెళ్లడానికి యూటర్న్ తీసుకుంటున్న సందర్భంలో కూటమి నాయకులు, కార్యకర్తలు.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి డ్రైవర్ బండి రామాంజికి మధ్య మాటమాట పెరిగి వాగ్వివాదం ముదర డంతో.. ఇరు వర్గాలు దాడులకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైసీపీ బిజెపి కార్యకర్తల మధ్య రానున్న వివాదం తీవ్ర ఉద్రిక్తత పరిస ఇథతిగా మారడంతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా నలుమూలల నుంచి పోలీసు బలగాలు దింపారు. సంఘటన స్థలికి చేరుకున్న కొందరు వైసీపీ కార్యకర్తలపై కూడా కూటమి కార్యకర్తలు నాయకులు, దాడులకు సైతం దిగే విధంగా మారిపోయింది. దాదాపు 2 గంటలపాటు సబ్ జైలు వద్ద తీవ్ర ఘర్షణ వాతావరణం కొనసాగింది. ఎట్టకేలకు పోలీసులు ఉద్రిక్త పరిస్థితులను సద్దుమణిగే విధంగా చేయ డంతోపాటు హరీష్ జనసేన నాయకులు చిలకం మధుసూధన్‌రెడ్డి టిడిపి నాయకులు పోలీస్‌స్టే షన్ కు తరలించడంతోపాటు, ఇటు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డిని అతని వాహనాల్లోనే సురక్షితంగా ఆయన స్వగృహానికి చేర్చారు. దీంతో వివాదం కాస్త సద్దుమణిగింది.

**సాక్షి టివి రిపోర్టర్ సంద్ర రమేష్‌పై దాడికి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు..!** జరిగిన ఘటనను తన మొబైల్ ద్వారా వీడియో చిత్రీకరిస్తున్న సాక్షి టివి ధర్మవరం నియోజకవర్గం రిపోర్టర్ సంద్ర రమేష్‌పై కూటమి కార్యకర్తలు దాడికిపాల్పడ్డారు. అంతేకాకుండా అతని చేతిలో ఉన్న మొబైల్‌ఫోన్లను లాక్కుని పగలగొట్టినట్టు బాధితుడు సంద్రా రమేష్ తెలిపారు.

**కారుతో దురుసుగా దూసుకెళ్లిన మాజీఎమ్మెల్యే డ్రైవర్ :** దర్మవరం సబ్ జైలు వద్ద జరిగిన ఘటనలో మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని యూటర్న్ తీసుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే డ్రైవర్ బండి రామాం జినేయులు కూటమి నాయకుల వాహనాలకు అడ్డుగా పెట్టడం జరిగిందని ఈ నేపథ్యంలోనే కూటమి నాయకులకు మాజీ ఎమ్మెల్యే డ్రైవర్‌కు మధ్య వాగ్వివాదంతోపాటు దాడులకు సైతం పాల్పడే పరిస్థితి వచ్చిందని కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనం ముందు మనుషులు ఉన్నారన్న విషయం కూడా గమనించకుండా దురుసుగా వాహనం నడఎ డంతో గాయాలు అయ్యాయని దీంతో కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆ ఘటన మరింత ఆగ్రహం తెప్పించిందన్నారు. కూటమి నాయకులు, అయి తే ఘటనాస్థలికి పోలీసులు, పోలీసు ఉన్నతాధికారులు చేరుకుని సంఘటన ను అణచివేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

సంఘటన స్థలంలో గొడవపడుతున్న వైసీపీ కూటమి నాయకులు

వారిని అదుపు చేస్తున్న పోలీసులు

## జూడో జాతీయ స్థాయి పోటీలకు బుక్కరాయసముద్రం విద్యార్థి ఎంపిక

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

జూడో జాతీయ స్థాయి పోటీలకు బుక్కరాయసముద్రం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుచున్న విద్యార్థి దర్శన్‌తేజ ఎంపికైనట్లు పిఇటి గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ పిఇటి గోపాల్‌రెడ్డి మాట్లడుతూ ఈ నెల 22,23 తేదిల్లో తిరుపతిలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి పోటీల్లో దర్శన్‌తేజ 30కేజిల విభాగంలో ప్రథమ స్థానం సాదించి అక్టోబర్ 4 నుండి 8వరకు గుజరాత్ రాష్ట్రంలోని ఖేడ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు,వరుసగా రెండవ సంవత్సరం కూడ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయులు వసుంధర,పిఇటి గోపాల్‌రెడ్డి,లతితమ్మ,ఉపాధ్యాయ బృందం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

దర్శన్‌తేజ

## వరదభాదితులకు జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ చేయూత

- రూ.40 వేల చెక్కును ఎమ్మెల్యేకు అందజేసిన అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్23ప్రభాతవార్త:

విజయవాడ వరవబాధితులకు జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు,ఉపాధ్యక్షులు పాస్టర్ మార్కు, కార్యదర్శి పాస్టర్ జిఆర్ ఆనంద్,జాయింట్ కార్యదర్శి పాస్టర్ మనష్టే,ట్రెజరర్ పాస్టర్ జీవన్‌బాబు,సభ్యులు పాస్టర్ రూఫస్ కుమార్,పాస్టర్ జాషువాలు అండగా నిలిచి వారికి చేయూత రూ.40 వేల చెక్కును సోమవారం అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ క్యాంపు కార్యాల యంలో కలసి అసోసియేషన్ తరుపున అందజే శారు.ఈ సందర్భంగా వరదబాధితులకు చేయూతగా నిలిసి రూ.40 వేల చెక్కును అందజేసిన అసోసియేషన్‌ను ఎమ్మెల్యే అభినంది ంచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ సంఘం ఏర్పాటు అయినప్పటి నుంచి అసోసియే షన్ తరుపున జిల్లాలోని ఆనారోగ్యంతో బాదపడుతున్న పేద కుటుంబాలకు, అదే విధంగా దైవసేవకులకు,పేద విద్యార్థుల చదువు లకు,వివిధ చర్చిల నిర్మాణా నికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అందులో భాగంగానే విజయవాడ వర దబా ధితులకు అండగా నిలిసి మా అసోసియేషన్ ఉడత భక్తి సహాయంగా చేయూ తగా రూ.40 వేల చెక్కును ఎమ్మె ల్యేకు అందజేయడం జరిగిం దన్నారు. సహాయ సహకరాలు చేయడానికి జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఏప్పుడు ముం దుంటుందన్నారు.

చెక్కును ఎమ్మెల్యేకు అందజేస్తున్న పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యులు.

## గల ఐదేళ్లలో జగన్‌రెడ్డి వ్యవస్థల్ని రాష్ట్రాన్ని నాశనం చేశారు

- కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదు - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు - వంద రోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలు చేశామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి.. రాష్ట్రాన్ని నాశనం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన సాయి నగర్‌లో పర్యంటిచారు. స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళజ్ల గత వందరోజుల్లో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. అలాగే ప్రజల సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గు పాటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. గతంలో 2 వేల రూపాయలు ఉన్న పింఛన్లు 3 వేలు చేసేందుకు జగన్‌రెడ్డికి ఐదేళ్ల సమయం తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు మూడు వేలు ఉన్న పింఛన్‌ను 4వేల రూపాయలు చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్య దర్శి లలిత్‌కుమార్, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గ య్య చౌదరి, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పి.ఎం.లక్ష్మిప్రస

# సైకో జగన్ సీఎం అయి ఉంటే.. మీ భూములు మాయమయ్యేవి

## - మీ భూముల రక్షణ కోసమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - వంద రోజుల్లో వందకుపైగా పనులు చేశాం..- అందుకే కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్న సునీత

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

రాప్తాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సైకో మనస్తత్వంతో ఉన్న జగన్‌రెడ్డి మరోసారి ముఖ్య మంత్రి అయి ఉంటే.. మీ భూము లు ఇప్పటికే కనిపిం చకుండా పోయేవని... రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రజల భూములకు రక్షణగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని అధికారంలోకి రాగానే రద్దు చేసినట్లు ఆమె వివరించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె రాప్తాడు మండలంలో పర్యటించారు. ముందుగా రాప్తాడు పంచాయితీ రామినేపల్లి, మైనార్టీ కాలనీలలో ఆమె పర్యటించారు. రామినేపల్లిలో పది లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మైనార్టీ కాలనీలోఓ 43 లక్షలతో సిసిరోడ్డు, 17 లక్షలతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ప్రసన్నాయనపల్లి పంచాయి తీల్లోని చిన్మయనగర్‌లో 50 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మొత్తం ఒకేరోజు కోటి 20 లక్షల పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం మాసోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. అంగన్‌వాడీ ద్వారా అందుతున్న సేవల గురించి ఆమె ఆరా తీశారు. చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. అలాగే అన్నప్రాసన కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్తూ 100 రోజులపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం ఈ 25 కోట్ల రూపా యలు తీసుకొచ్చామన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ ప్రారంభమవు తున్నాయన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీసం చిన్న అభివృద్ధి కూడా జరగలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఊపందుకున్నాయని, పంచాయితీలకు 1600 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు ఆమె వివరించారు. రైతులకు ఉన్న బకాయిలు కూడా ఇప్పటికే చెల్లించామన్నారు. మెగా డిఎస్సీ ద్వారా 16వేలకుపైగా ఉద్యోగాల కల్పన కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వివరించారు. పింఛన్లు కూడా 3వేల నుంచి 4 వేలకు పెంచామని, వికలాంగుల పింఛన్లు కూడా రెట్టింపు చేశామన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తున్నాం కాబట్టి క ఆర్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఇంటింటికీ వెళ్లాలన్నారు.

# ఎన్డీయే ప్రతిష్టాత్మకం.. ఇది మంచి ప్రభుత్వం

## - అభివృద్ధి చంద్రబాబునాయుడి లక్ష్యం - పాళ్యం-కత్రిమల రోడ్డు, కత్రిమల-పెనకచర్ల వంతెనను నిర్మిస్తాం - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

పామిడి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టి చరిత్రలో నిలిచే విధంగా కేవలం వంద రోజుల్లోనే ప్రజలకు అద్భుతమైన పాలనను అందించిన ఎన్డీయే ప్రతిష్టాత్మకం.. ఇది మంచి ప్రభుత్వం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఎన్డీయే కూట మిప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి కావడంతో మండల పరిధిలోని కత్రిమల గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం మాట్లాడుతూ.. అభివృద్ధే మా లక్ష్యం అంటూ క్లిష్ట పరిస్థి తుల్లో కూడా కేవలం వంద రోజుల్లో ఇంతటి అద్భుతమైన పాలనను అంది ంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని కొనియా డారు. ఫెన్షన్ల పెంపు, మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాల కల్పన, అన్నా క్యాం టీన్లను ప్రారంభించడం, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేస్తూనే రైతాంగాన్ని, మహిళలకు ఆదుకోవడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకునే దిశగా అడుగులు వేస్తోందన ఆనరు. దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఆశీస్సులతో గాడితప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఈ క్రమంలో వరదతో ముంపుకు గురైన విజయవాడ నగరాన్ని యథావిధిగా తీర్చి ది ద్దుతూ నేరుగా ప్రజలను కలుస్తూ వారి కి అండగా నిలవడమే అందుకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నిలిపే బాధ్యత నాదే అని తెలియజేస్తూ పాళ్యం-కత్రిమల గ్రామాల మధ్య రోడ్డు, కత్రిమల -పెన కచర్ల గ్రామం మధ్య పెన్నానది పరివాహక ప్రాంతంలో వంతెనను నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అం దుకు ముందు కూటమి పార్టీల శ్రేణులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అప్పాజీ, తహశీల్దారు శ్రీధ ర్‌మూర్తి, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్డి శశికళ, మండల వ్యవసాయ అధికా రిణజ లీనా వసుం ధర, ఐకెపి ఏపిఎం అరుణ, రామలింగ, టిడిపి ఇన్‌చార్జ్ గు మ్మనూరు ఈశ్వర్, నాయకులు, కత్రిమల ప్రభాకర్ చౌదరి, పాళ్యం నారాయణస్వామి, ఆర్.ఆర్.రమేష్, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ కుమార్, గౌస్‌పీరా, రాజేష్‌నాయక్, వడ్డే ఆనంద్, కాయల మహేష్, బొ మ్మామోహన్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ, బిజేపి శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పత్రికలో అసత్య రాతలను తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

## - ఎమ్మెల్యే రాజు, ఎంపి పార్థసారథి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని వంద రోజుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వారా సీఎంఓ ఆఫీస్ నుంచి అధికారికంగా జీవోల రూపంలో మడకశిర నియోజక్వర్గాన్ని అభివృద్ధి చేసి చూపించబోతున్నామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, ఎంపి పార్థసారథిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ఎమ్మెల్యే రాజు, ఎంపి పార్థసారథిలో మాట్లాడుతూ.. రాజకీయ అవినీతిని ప్రోత్సహించిన జగన్‌రెడ్డికి సంబంధించిన ఓ దినపత్రిక దద్దమ్మలు అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదన్నారు. నన్ను అక్కున చేర్చుకుని ఎమ్మెల్యేగా గెలిచిపించిన అన్న దమ్ములు, అక్క చెల్లెళ్లకు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. గత ఐదు సంవత్సరాలలో ప్రజలను దోచుకున్న మాజీ ఎమ్మెల్యేపై వార్తలు రాయలేని జగన్‌రెడ్డికి సంబంధించిన మానస పుత్రిక లాంటి దినపత్రిక ప్రజా సంక్షేమమే ధ్యేంగా నిజాయితీగా పన ఇచేస్తున్న నాపై వార్తలు రాస్తే త్వరలోనే నియోజకవర్గప్రజలే తరిమి కొడతారని వారు అన్నారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తే కనీసం జగన్‌రెడ్డి పత్రికలో వార్త కూడా రాయలేదని వారు ప్రశ్నించారు. చిత్తశుద్ధిలేని వైసీపీ పార్టీ దిన పత్రికను ప్రజలు చదవాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ పార్టీ దిన పత్రిక విలేకరుల వాస్తవాలు కాకుండా అవాస్తవాలు రాస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని వంద రోజుల్లో మేము చేస్తే ఓర్వలేని విషపు వార్తలు రాయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు నరసింహరాజు, ఉమాశంకర్, నరసింహరాజు, మండల పట్టణ కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, రవీంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు మంజూరు చేస్తా.... జిల్లా కలెక్టర్

భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు తదితరులు

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

గొడిశెలపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.30లక్షల సిసి రోడ్ల ని ర్మాణంకు ఎమ్మెల్యే కాలవ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, తెదేపా నాయ కులు, ఆయాశాఖల ఉద్యోగులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం 100రోజుల పాలన ప్రజా వేదికలో గ్రామాల అభివృద్ధికి రహదారులే మార్గదర్శకాలని రోడ్ల నిర్మా ణంకు నిధులు మంజూరు చేయాలని మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇది మంచి ప్రభుత్వం 100రోజుల పాలన ప్రజావే దికలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని, మండల కేంద్రంకు గొడిశెలపల్లికి వచ్చే గెనిగేరి, అంబావురం మూడు గ్రామాలకు సంబ ంధించిన లింకు రోడ్డు నిర్మాణముకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. గొడిశెలపల్లి గ్రామంలో ఎస్సి కాలనీలో భూగర్భ మురికి కాలువ నిర్మాణం నిధులు మంజూరు చేయాలని, శుభ్రత పరిశుభ్ర తకు సంబంధించి 35 శాతం ప్రజలకు మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరుచేసి మా గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని ఆయన కలెక్టర్కు తెలిపారు. మండల బూత్ కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ డి.హీరేహాళ్ మండ లంలో అందరూ పేద రైతులేనని వారిని ఆర్థికంగా ఆదుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉం దని, సీఎంతో చర్చించి రైతులకు పంట నష్ట పరిహారం, పంటల బీమా అందేలా చేయాలని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు, రైతుల అభివృద్ధికి అవస రమైన శాశ్వత పథకాలు అమలు పరచాలని తెలిపారు. అందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

# రాయలసీమ ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి... ఎమ్మెల్యే కాలవ

విలేఖర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

రాయలసీమ ప్రజల జీవనాడి అయిన హంద్రీనివాకు రూ.500కోట్లు కూడా ఖర్చు పెట్టని రాయలసీమ ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విమర్శించారు. సోమవారం మండల పరి ధిలోని 74ఉడేగోళం గ్రామంలోని టెక్స్‌టైల్స్ పార్కులో జరుగుతున్న డీఎస్సీ కోచింగ్‌ను పరిశీలించిన అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో హంద్రీనివా, గాలేరు ప్రాజెక్టుల కోసం చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం రూ.8,500కోట్లు ఖర్చుచేసినట్లు గుర్తు చేశారు. జగన్ మోహన్‌రెడ్డి నిర్వాహకం వల్ల ఆగిపోయిన హంద్రీనివా పనులను తిరిగి ప్రారంభించేందుకు మరలా చంద్రబాబునాయుడు ప్రభుత్వం నడుం బిగించిందన్నారు. అందులో భాగంగానే జనవనరుల వాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్రస్థాయిలో రెండు రోజుల పాటు కర్నూలు, అనంత పురం, చిత్తురు జిల్లాల్లో పర్యటించినట్లు తెలిపారు. జీడిపల్లి, భైరవ ణితిప్ప ప్రాజెక్టుల పనులు పునఃప్రారంభించాలని మంత్రని తాము కోరినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి తొలిదశ పనులకు నిధులు విడదలైయ్యేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాయలసీమ దత్తపుత్రుడు అని ప్రకటించడం తో పాటు రాయల సీమ బాధలను తీర్చడానికి మొట్ట మొదటిసారిగా ఆలోచన చేసిన వ్యక్తి స్వరీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన ఆలోచన ఫలితంలో పురుడు పోసుకున్న హంద్రీ నివా సృజల శ్రవతి, తెలుగుగంగ రాయలసీమకు తాగు, సాగునీటిని అవసాలు తీర్చే అత్యంత ప్రధానమైన వనరులుగా మారాయన్నారు. హం ద్రీనివా కాలువ సామర్థ్యం పెరిగితే జీడిపల్లి ఆధారంగా నిర్మాణంలో ఉన్న జీడిపల్లి, భైరవాణితిప్ప ప్రాజెక్టు కళలు నెరవేరుతాయని, ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు త్వరలోనే నిర్మాణం చేపట్టాలని మంత్రిని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణాధ్యక్షుడు పసుపులేటి రాజు, మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా..

హెల్త్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు, ఎంపి పార్థసారథి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజు, ఎంపి పార్థసారథిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, ఎంపి పార్థసారథిలు మాట్లాడుతూ.. స్వచ్ఛతను కాపాడే పారిశుధ్య, కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా మన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మడకశిర ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శశిరేఖ, ఆర్ఎంఓ సుధాకర్, డాక్టర్‌లు వెంకటరమణ నాయక్, ప్రభాకర్ నాయుడు, కాశీ విశ్వనాథ్, సురేఖదేవి, అనిల్, బ్యూలా, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, మారుతిరెడ్డి, అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.

# చతికిల పడుతున్న చేనేత - ఃజాతీయ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన

ఆందోళనలో పాల్గొన్న చేనేత కార్మికులు

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 23, ప్రభాతవార్తః ప్రభుత్వ ప్రోత్సాహం కరవవడంతో చేనేత రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటూ చతికిల పడుతోందని జాతీయ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం చేనేత కార్మిక నాయకులు, కార్మికులు ఆందోళన చేపట్టారు. జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప, జిల్లా కన్వీనరు మామిళ్ల నారాయణ స్వామి ఆధ్వర్యంలో బస్టాండు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. గత ఐదు నెలలుగా మాస్టర్ వీవర్స్ చీరల కూలీ ధరలను తగ్గించడంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కార్మికులకు సకాలంలో ఇవ్వాల్సిన కూలీ సొమ్ములు చెల్లించకుండా మాస్టర్ వీవర్స్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఐక్య వేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. డిజైన్ మార్పిడి ఖర్చులు మాస్టర్ వీవర్సే భరించాలని, గత ప్రభుత్వం అందించిన నేతన్న నేస్తంలా ఆర్థిక సాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం చేనేత కార్మికులకు అంది స్తున్న 100 యూనిట్ల ఉచిత విద్యుత్తును 200 యూనిట్లకు పెంచా లని, నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని, ఎన్‌హెచ్‌డీసీ పట్టు రాయితీ 15 శాతాన్ని ప్రతి చేనేత కేంద్రంలో ఏర్పా టు చేయాలని వారు నినా దాలు చేశారు. ప్రభుత్వమే చేనేత కార్మికులు నేసిన చీరల ను కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అం దజేశారు. కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక మండల కన్వీనరు కోదండరావు, హోజీపీరా, చారగుండ్ల నరసింహ, రామాం జినే యులు, వెంకటేష్, కృష్ణప్రసాద్, వాసుదేవ్, చ ంద్రశేఖర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్ట వరకు నీరందిస్తాం..

## - సాగునీటిని విడుదల చేసి మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపి అంబికా లక్ష్మినారాయణ

నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపి అంబికా లక్ష్మినారాయణ తదితరులు

గార్లదిన్నె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం, పెనకచెర్ల డ్యాం నుంచి మిడ్ పెన్నార్ సైత్ కెనాల్‌కు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నీటిని విడుదల చేసి అనంతరం గంగమ్మకు చీరను సమర్పించి పూజలు నిర్వహించారు. గత 2 నెలల నుంచి ఇరిగేషన్ అధికారులతో నియోజకవర్గ నీటి సమస్యల మీద అనేక సమావేశాలు నిర్వహించి, ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నీటి పారుదల సమావేశంలో నియోజకవర్గ నీటి సమ స్యను మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి కేటాయించిన తేదికంటే 10 రోజులు ముందే నీటి విడు దలచ ఏసి ఇచ్చిన హామీని నెరవేర్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయా ంలో ఆన్ అండ్ ఆఫ్‌లో నీటి పారుదల ఉండేది. కూటమి ప్రభుత్వ హయాంలో 130 రోజులు ఒకే విధంగా నీటి సరఫరా ఉంటుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. యువగలం పాదయాత్ర ఇదే గార్లదిన్నె మ ండలంలో జరిగినప్పుడు యువ నాయకుడు నారాలోకేష్‌కి మిడ్ పెన్నార్ డ్యాం సమస్యలు కూడా తీసుకెళ్లడం, ఆయన ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని శింగన మల నియోజకవర్గానికి త్వరగా నీటిని విడుదల చేయడానికి తోడ్పడ్డారని తెలిపారు. విడుదల చేసిన నీరు నియోజకవర్గంలోకి దక్షిణ ఆయకట్టు కాలువ కింద దాదాపు 33,700 ఎకరాలలో పంటల సాగుకు తోడ్పడుతుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి ఆలం నరసనాయుడు గేట్ కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి ఇల్లూరు రామాంజినేయులు సుంక చెల్లా నాగరాజు వడ్ల రాము సుబ్బరాయుడు సామల మధు, రామా ంజినేయులు గురు రఘు, పవన్‌కుమార్, ఆచార్ సురేష్ గుత్తా హరి శ్రీనివాసులు, సిరివరం బోయ రామాంజినేయులు, చిదంబరి దొర శాలిని దొర బాబు సిరివరం గోపాల్ సురేంద్రనాథ్‌రెడ్డి, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయిన వారి కోసం అందకీ ఇక్కట్లు - అస్తవ్యస్థంగా జడ్పి బదిలీలు

జడ్పి కార్యాలయంలో పడిగాపులు కాస్తున్న ఉద్యోగులు

పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ కార్యాలయంలో తమ అనునాయులను కొనసాగించేందుకు ఒక అధికారిని చేసిన విశ్వ ప్రయత్నం దాదాపు 400 మంది ఉద్యోగుల బది లీల ప్రక్రియ అస్తవ్యస్థంగా మారిందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి నిషేదాన్ని సడలించ డంతో దాదాపు 400 మంది ఉద్యోగులకుపైగా అటెండర్ స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో జడ్పి కార్యాలయంలో పని చేస్తున్న ఐదు మంది ఉద్యోగులకు స్థాన చలనం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. అయితే వీరి బదిలీలను ఆపాన్న భావనతో జడ్పిలోని ఒక అధికారిని బదిలీల ప్రక్రియలో గందరగోళానికి దారి తీసేం దుకు కారణమయ్యాన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. బదిలీల ప్రక్రియ సోమవారం ఆఖరి రోజు కావడంతో గత రెండు రోజులుగా బదిలీల ఉత్తర్వుల కోసం జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉద్యోగులు జడ్పి కార్యాలయానికి వస్తున్నారు. ఉదయం సాయంత్రం అంటూ కాల యాపన చేసినప్పటికీ సోమవారం తెల్లవారు జాము నుంచే ఉత్తర్వులు అంది స్తారన్న సమాచారంతో పలు ప్రాంతాల నుంచి జడ్పి కార్యాలయానికి చేరుకున్న ఉద్యోగులకు నిరీక్షణ తప్పలేదు. మహిళలతోపాటు దూర ప్రాం తాల నుంచి వచ్చిన ఉద్యోగులు సోమవారం రాత్రి గడిచిన బదిలీల ఉత్త ర్వులు మాత్రం అందించలేక పోయారు. ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేశారన్న విమ ర్శలు వ్యక్తం అవుతు న్నాయి. వాస్తవానికి జిల్లాపరిషత్ చైర్మన్ రెండు రోజుల క్రితమే ప్రొసీడింగ్ ఇచ్చినప్పటికీ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఉత్తర్వుల కాపీల తయారీ లో సిబ్బంది సమన్వయ లోపం ఓ అధికారిని అత్యుత్సాహం కారణంగా గందరగోళానికి దారి తీశాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవా నికి జడ్పి కార్యాలయంలో పని చేస్తున్న ఐదు మందిపై అనేక అవినీతి ఆరోపణలు ఉండటంతో వారిపై చర్యల నిమిత్తమై ఇప్పటికే దస్త్రం సిద్ధం చేశారన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సదరు అధికారులను జడ్పి నుంచి బదిలీ చేసేందుకు సిద్ధం అవగా వారిని కాపాడేందుకు సదరు అధికారిని ప్రయత్నించడం చివరకు దాదాపు 400 మంది ఉద్యోగులు అర్ధరాత్రి వరకు పడిగాపాలు పడినా ఉ త్తర్వులు అందించలేకపోవడం పట్ల ఉద్యోగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

# 25 కోట్లతో నియోజకవర్గంలో రోడ్లు నిర్మిస్తాం..: ఎమ్మెల్యే రాజు

## - తాగునీటి పథకాన్ని ప్రారంబించిన ఎంఎస్.రాజు

## - భక్తులకు కల్తీ లడ్డు తినిపించిన ఘనత వైఎస్ఆర్‌సిపిదే..! : ఎమ్మెల్యే రాజు

తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అగళి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అన్న నినాదంతో చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడాకే మీ ముందుకు వచ్చినట్లు ఎమ్మెల్యే రాజు తెలిపారు. కోడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 25 కోట్లతో నియోజక వర్గంలో రోడ్లునిర్మిస్తామన్నారు. తారు రోడ్లతోపాటు ప్రతిపల్లెకు సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు. కోడిపల్లి పంచాయితీలో అధిక మెజార్టీ ఇచ్చినందుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి నెల జాతాన్ని 1.75 లక్షల చెక్కును సర్పంచు నరసింహమూర్తికి ఎమ్మెల్యేరాజు అందజేశారు. గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్ 14 లక్షల కోట్లు అప్పులు చేసి ఖజానాను ఖాళీగా ఉంచినా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విజనరితో తన అనుభవంతో పేదలకు ఇచ్చిన హామీ మేరకు 3వేల పెన్షన్‌ను ఒకేసారి 4వేలు చేసి పెన్షన్ అందించినట్లు తెలిపారు. సూపర్ సిక్స్‌లో భాగంగా త్వరలో దీపావళి కానుకగా మహిళలకు 3 ఉచిత సిలెంటర్లు అందజేస్తామన్నారు. సంక్రాంతికి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. 10 రోజుల్లో మడకశిరలో అన్నా క్యాంటీన్‌ను తెరిపిస్తామన్నారు. పేదలకు ఉచి తంగా మట్టి తోలుకునే వెసులుబాటు కల్పించామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అతి పవిత్రంగా భావించే తిరుమల లడ్డులోనూ గత జగన్ ప్రభుత్వం కల్తీ జంతువుల కొవ్వ